# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక


## ఆపరేషన్ సిందూర్‌పై నేడు లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ , జులై 27 (నమస్తే ఉదయం)

వారం రోజుల అవాంతరాలు, ప్రతిష్టంభన అనంతరం సోమవారం నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై పూర్తిగా కేంద్రీకృతం కానున్న ప్రత్యేక చర్చ సోమవారం లోక్‌సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాన్ని సృష్టించే అవకాశం ఉంది. 16 గంటల చొప్పున ఉభయ సభలకు సమయం కేటాయించగా సోమవారం లోక్‌సభ, మంగళవారం రాజ్యసభలో ప్రత్యేక చర్చ ప్రారంభం కానున్నది. భారత్, పాకిస్థాన్ మధ్య అణుయుద్ధం జరగకుండా కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి అ అవకాశాన్ని వినియోగించుకోనున్నాయి. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు మొదటివారం ప్రతిపక్షాలు సృష్టించిన రభస కారణంగా వాయిదాల పర్వం కొనసాగింది.


సంపుటి: 2 | సంచిక: 351 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 28 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## విలీనం చేసే ప్రసక్తే లేదు

### తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుంది
### ఇది పసలేని వాదన అంటూ వ్యాఖ్యలు
### బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నించారంటూ
### సీఎం రమేశ్ ఆరోపణ.. స్పందించిన కేటీఆర్
### కర్రుకాల్చి వాతపెట్టకపోతే
### కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదు.. కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, జులై 27 (నమస్తే ఉదయం)

తెలంగాణ ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుందని, తమ పార్టీని మరే ఇతర పార్టీలోనూ విలీనం చేసే ప్రశ్నే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన ఆరోపణలకు కేటీఆర్ పై విధంగా స్పందించారు. బీఆర్ఎస్ విలీనం అనే అంశం పసలేని వాదన అని కొట్టిపారేశారు.

రాజకీయ ఇరకాటంలో పడిన ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ లు ఈ విలీనం అంశాన్ని తీసుకువస్తుంటాయని విమర్శించారు. స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇప్పుడు విలీనం అంశం తెరపైకి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్ ఇద్దరూ కలిసి వస్తే తాను చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పాలకులు డబ్బులు దండుకోవడానికే పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌లో టెండర్ పేరుతో రూ.170కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. టెండర్లు పిలిచి ప్రజాధనం లూటీ చేశారని అన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో

..మిగతా 2లో



ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని ప్రముఖ జర్నలిస్టు, రచయిత్రి రాణా అయూబ్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంపై రచిస్తున్న కొత్త పుస్తకం కోసం పరిశోధనలో భాగంగా రాణా అయూబ్ గారు ముఖ్యమంత్రి గారితో భేటీ అయ్యారు.



## జూరాలకు కొనసాగుతున్న వరద

గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 27(నమస్తే ఉదయం)కర్ణాటక జలాశయాల నుంచి జూరాల ప్రాజెక్టు జలాశయంలోకి ఆదివారం రాత్రి 1,18,000 క్యూసెక్కుల వరద చేరుతోంది. దీంతో డ్యాం అధికారులు 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. స్పిల్‌వే ద్వారా 81,600 క్యూసెక్కులు బయటకు వెళ్తుండగా, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 30,011 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మొత్తంగా 1,13,970 క్యూసెక్కుల వరద బయటకు వెళ్తున్నది.కాగా జూరాల డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 318.518 మీటర్లు ఉండగా.. ప్రస్తుతం నీటిమట్టం 317.690 మీటర్ల వద్ద ఉన్నది. మొత్తం నీటినిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలకుగాను ఇప్పుడు 8.010 టీఎంసీలు ఉన్నాయి.

## సీఎం రమేష్‌ను తీసుకొస్తా..
# చర్చకు కేటీఆర్ సిద్ధమా?
## బండి సంజయ్ సవాల్!



హైదరాబాద్, జులై 27 (నమస్తే ఉదయం)

తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కంచె గచ్చిబౌలి భూముల కేంద్రంగా మొదలైన రాజకీయ రచ్చొ కోవర్టు రాజకీయాలు, డైవర్ట్ పాలిటిక్స్ అంటూ నెక్ట్స్ లెవల్‌కి వెళ్లాయి. కేటీఆర్ వర్సెస్ సీఎం రమేశ్ ఎపిసోడ్ మరో మలుపు తిరిగింది. ఇద్దరి మధ్యలోకి తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంట్రీ ఇచ్చారు. రావడం రావడంతోనే కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్ విసిరారు. సీఎం రమేష్‌ను కరీంనగర్‌కు తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా? అంటూ బండి ప్రశ్నించారు. పదేళ్లలో కేటీఆర్ అవినీతిపై సాక్షాలతో చర్చకు వస్తామని చెప్పారు. సీఎం రమేష్ వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం లేదంటూనే సీఎం రమేష్ ఆర్థికసాయంతోనే కేటీఆర్ మొదటి సారి గెలిచారని ఆరోపించారు. అయితే అంతకు ముందు కేటీఆర్ అగ్గి రాజేయడంతో పొలిటికల్ బాంబులు ఓరేంజ్‌లో పేలాయి. కేటీఆర్ వర్సెస్ సీఎం రమేష్ ఫైట్‌లోకి అధికార కాంగ్రెస్ ఎంట్రీ ఇవ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. కంచె గచ్చిబౌలి భూముల కోసం సీఎం రమేష్‌కి ఫ్యూచర్ సిటీలో రూ.16 వందల కోట్లకు పైగా రోడ్ల కాంట్రాక్ట్ ఇచ్చారంటూ కేటీఆర్ పేల్చిన ఒక్క బాంబ్‌కి సీఎం రమేష్ కౌంటర్ బాంబ్‌లు పేల్చారు. తనకు ఆ కాంట్రాక్ట్‌తో సంబంధం లేదంటూనే కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో నా ఇంటికి వచ్చింది మరిచిపోయారా.? కవిత విచారణ ఆపేస్తే బీజేపీలో దీ=ాను విలీనం చేస్తామన్నది నిజం కాదా? మాల్దీవులు, అమెరికా ఎలా వెళ్లారో, ఎందుకు వెళ్లారో చెప్పమంటారా? అంటూ కౌంటర్‌గా మాటల బాంబులు వదిలారు సీఎం రమేష్.సీఎం రమేష్‌కి ట్వీట్‌తో కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. కంచ గచ్చిబౌలి భూములు, ఫ్యూచర్ సిటీ రోడ్డు కాంట్రాక్ట్‌పై రేవంత్‌తో పాటు సీఎం రమేష్ వస్తే తానూ చర్చకు సిద్ధమన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా

..మిగతా 2లో

# బీజేపీతోనే... నడిగడ్డ అభివృద్ధి సాధ్యం

### జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు
### గద్వాల జిల్లా పార్టీ కార్యకర్తలకు సమ్మేళనంలో ఎంపీ డీకే.అరుణ దిశానిర్దేశం



గద్వాల జిల్లా బిజెపి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్రావు



సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు ఎంపీ డీకే అరుణ



సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 27(నమస్తే ఉదయం) బీజేపీ తోనే నడిగడ్డ అభివృద్ధి సాధ్యమని పాలమూరు ఎంపీ డీకే అరుణ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు అన్నారు. ఆదివారం గద్వాల్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎస్వీ ఈవెంట్ హల్ లో జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎరువుల కొరత సృష్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభు త్వం 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి ఇస్తే కృత్రిమ కొరత సృ ష్టిస్తున్నారన్నారని ఆరోపించారు. ఎరువులపై చర్చించేందుకు రెండు రోజుల్లో ఖమ్మం వస్తున్నారని రాష్ట్ర అగ్రికల్చర్ మంత్రి తుమ్మల నా గేశ్వరరావు చర్చకు రావాలని సవాల్ చేశారు. పెద్దఎత్తున రాష్ట్రానికి ఎరువులు ఇచ్చినప్పటికీ వాటిని పంపిణీ చేయకుండా రైతులను ఇబ్బం దులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో బీజేపీపై కాంగ్రెస్ ప్రభు త్వం లేనిపోని ఆరోపణలు చేస్తుందన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎవరితో మా పార్టీ పొత్తు పెట్టుకోదన్నారు. పాలన చేతకాక కాంగ్రెస్ ప్ర భుత్వం కేంద్రంపై నిందలు మోపుతూ కాలం వెల్లదీస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పే పార్టీ తప్ప చేతుల ప్రభుత్వం కాదని అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీ రిజర్వేషన్ అని ,రైతుబంధు అని ,రుణ మాఫీ అని అంటున్నారు.. ఒక్కసారి స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోయిన తర్వాత మళ్లీ రైతులు గుర్తుకు రారు ప్రజలను పట్టించుకోరని ఆరోపించారు.తెలంగాణ వచ్చింది భారతీయ జనతా పార్టీ మద్దతుతోనే అని కానీ తెలంగాణ కుటుంబ పాలన చేతిలో గతంలో, ఇప్పుడు అభివృద్ధి మరుగున పడిందని తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని 2028లో తెలంగాణలో బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని దానికి స్థానిక సంస్థలలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున గెలిచి రాబోయే ఎన్నికల లో గెలవడానికి విజయానికి బాటలు వేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీని నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చెయ్ పార్టీ వాళ్ళు చేతులు ఎత్తేశారని అన్నారు.

పాలమూరు ఎంపీ డికె. అరుణ మాట్లాడుతూ... ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన వెంటనే రామ్ చందర్ రావు జిల్లా పర్యటనలు పెట్టుకున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపస్తున్న తరుణంలో అధ్యక్షులు ఈ పర్యటనలు పెట్టుకోవడం సంతోషకరం అని అన్నారు. దేశంలో తిరుగులేని నాయకుడు మన ప్రధాని నరేంద్ర మోదీ అని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మోదీ ముందుకు వెళు న్నారు అని అన్నారు. రైతులకు కిసాన్ సమ్మాన్ నిధులు ఇస్తున్నది కేంద్రంలో ఉన్న బీజేపీ నే అని, నిరుపేదలకు 6 కిలోల బియ్యం, రైతులకు అవసరం అయినా ఎరువులను తక్కువ ధరలకే అందిస్తుందన్నారు. ఏడాదికి ఎకరాకు రూ. 21 వేల వరకు సబ్సిడీ ఇస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదే అని, కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరలు అందిస్తోంది అని అన్నారు.ఎంఎస్‌పి ని అమలు చేస్తూ రూ.1000 పెంచిన ఘనత ప్రధాని మోదీ అని అన్నారు. రైతులు అమ్ముకునే ధాన్యానికి ప్రతి రూపాయి ఇస్తున్నది కేంద్రం ప్రభుత్వమే అని చెప్పారు.కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం నాయకులకు ఎంతైనా ఉందని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో కార్యకర్తలు అంతా ప్రజల్లోకి వెళ్ళాలని సూచించారు. తెలంగాణ సహా దేశమంతా కాషాయ ప్రభుత్వమే రాబోతోంది అని అన్నారు. తెలంగాణ, కర్ణాటకలలో కూడా డబల్ ఇంజన్ సర్కారు రాబోతుంది అని అన్నారు.బీజేపీ కార్యకర్తలు గట్టిగా పని చేస్తే సాధించలేనిది ఏమి లేదు అని, పార్లమెంట్ ఎన్నికల్లో 20, 000 మెజారిటీ ఇచ్చి ఇక్కడ బీజేపీ పార్టీ ఉందని నిరూపించారని గుర్తు చేశారు. ఇప్పుడున్న కొందరు నేతలు ఎన్ని కండువాలు మారుస్తరో అందరికి తెలుసు, వాళ్లలో వాళ్ళకే గొడవలు తగ్గుతలేవు అని అన్నారు. 2013 నుంచి ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రాజెక్ట్ పూర్తి కాలేదు అని, కాంగ్రెస్ పారీ ప్రజలకోసం చేసింది ఏమి లేదు అని అన్నారు.నడిగడ్డ అభివృద్ధి లో కుంటుపడిందని విమర్శించారు. ఆర్డీఎస్, నెట్టెంపాడు పూర్తి కాలేదు అని అన్నారు. ఇవాళ గద్వాలలో రోడ్లు బాగా లేవని, నిరుపేదలకు ఇల్లు లేవు అనిఅన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎక్కడుంది అన్నోళ్లకు.. పార్లమెంట్ ఎన్నికల్లో 20 000 మెజారిటీ ఇచ్చి కార్యకర్తలు పార్టీ సత్తా నిరూపించారు అని పేర్కొన్నారు.అలాగే ఈసారి లోకల్ బాడీ ఎన్నికల్లో కార్యకర్తలంతా కలిసి పని చేయాలి అని, సర్పంచులు, మున్సిపాలిటీలు, జడ్పీటీసీ లు గెలుచుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ డికె .స్నిగ్ధా రెడ్డి,ఎంపీ నాగర్ కర్నూల్ పోటీ చేసిన అభ్యర్థి భరత్ ప్రసాద్ ,రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, జయ లక్ష్మీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంఎస్ రెడ్డి, అసెంబ్లీ పోటీ అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, రాజగోపాల్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ తదితరులు ఉన్నారు.



సమావేశమైన కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

### మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్
### సమిష్ట కృషితో గడప గడపకు కాంగ్రెస్

కొత్తకోట, జూలై 27 (నమస్తే ఉదయం) సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్ ఆధ్వర్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు కొత్తకోట మండలం అమడబాకుల సత్యహల్లీ గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంస్థలు కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్ గారి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుచుకోవాలని అందుకు అందరూ కలిసికట్టుగా సమిష్టి కృషితో పని చేయాలన్నారు. పేద ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకొని ఇతర పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు ఇతర పార్టీల మాయమాటలను నాటకాలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. మండల పార్టీ అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను తమ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వెయ్యాలని తెలిపారు. బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ పి.అరుణ శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి ,బోయెజ్ . చర్లపల్లి మాజీ సర్పంచ్ సూది రెడ్డి శేఖర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, రావుల కర్ణాకర్ రెడ్డి , మిరాశి పల్లి సాయి రెడ్డి ,అమడబాకుల సత్తి రెడ్డి , మాజీ సర్పంచ్ మన్నెం, రామనాథపురం శ్రీధర్ రెడ్డి ,రంగారెడ్డి, మాజీ చైర్మన్ గిన్న శ్రీనివాస్ రెడ్డి , కానాయపల్లి గోకరన్న , మైనార్టీ నాయకులు ముస్తఫా, గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా, రామస్వామి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు,



# బిసి కళాకారులు తరలిరావాలి

## తెలంగాణ ఉద్యమకారులు, గాయకులు దరువు అంజన్న

జనగామ, జూలై 27(నమస్తే ఉదయం): నేడు హైదరాబాద్ లో జరుగుతున్న బిసి కళాకారుల ఆత్మీయ కలయికకు జనగామ నుండి బిసి కళాకారులు తరలిరావాలని ఓయు జెఏసి చైర్మన్, తెలంగాణ ఉద్యమకారులు, గాయకులు దరువు అంజన్న పిలుపునిచ్చారు.ఆదివారం జనగామలో కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజన్న మాట్లాడుతూ బిసి కళాకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రస్థాయి ఆత్మీయ కలయిక సమావేశం ఎర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. సోమవారం హైద్రాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 11గంటలకు సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పలు విషయాలపై నిర్ణయాలు, భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని, అలాగే రాష్ట్ర కమిటి ఎన్నిక జరుగుతుందని అన్నారు. జనగామ జిల్లా నుండి బిసి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దరువు అంజన్న కోరారు. ఈ సమావేశంలో కళాకారులు మోహన్ బైరాగి, వి.వెంకటాచారి, జి.కృష్ణ, అయిలా సామనర్సింహచారి,పెట్లోజు సోమేశ్వరాచారి, చిలుమోజు సాయికిరణ్,లగిశెట్టి ప్రభాకర్, గడ్డం మనోజ్ కుమార్, డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

## గ్రామ పాలనాధికారి, లైసెన్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 27(నమస్తే ఉదయం)గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నం సెక్షన్ ప్లాటింగ్ పరీక్ష నిర్వహణను ఆదివారం కలెక్టర్ బి.యం. సంతోష్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మధ్యాహ్నం అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 151 మంది అభ్యర్థులకు గాను, 129 మంది హాజరయ్యారని, 22 మంది గైర్హాజరు అయినట్లు, మధ్యాహ్నపు సెషన్ కు కూడా యధావిధిగా అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తున్న ప్లాటింగ్ పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తుతో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. రామచంద్రం, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రేణుకా దేవి, పర్యవేక్షకులు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# యూరియ కొరత...!

## పక్క రాష్ట్రానికి తరలిస్తున్న యూరియా పట్టించుకోని అధికారులు

కేటిదొడ్డి, జూలై 27( నమస్తే ఉదయం)ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే అన్నదాతలకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. యూరియా ఎదయా అంటూ నిలదీతల పర్వం ప్రారంభమైంది. వ్యవసాయాధికారుల పర్యవేక్షణ లోపంతో ఫర్టిలైజర్ దుకాణం యజమానులు యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తూ ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన రైతులకు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పంటల సాగుకు అవసమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాం.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తాం.. అంటూ సభలు, సమావేశాల్లో పాలకులు, అధికారులు ఊదరగొడుతున్నా... వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. యూరియా కొరతను సృష్టించి డీలర్లు జేబులు నింపుకుంటున్నారు. ఒక రైతుకు ఆధార్ కార్డ్ మీద థంబ్ తీసుకుని ఒకటి, రెండు యూరియా బస్తాలు మాత్రమే ఇస్తున్నారు. కావలసిన యూరియా లభించక పోవడంతో రైతులు రోజుల తరబడి ఫెర్టిలైజర్ దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

### యూరియా కొరత.. రైతుల అవస్థలు

కేటిదొడ్డి మండలంలో మొత్తం 23 గ్రామాలు, 28 ఫర్టిలైజర్ అగ్రోస్ (కేటిదొడ్డి, నందిన్నె), పీఏసిఎస్ (పాతపాలెం )లు ఉన్నాయి. కేటిదొడ్డి మండలంలో 13,120 ఎకరాలలో వరి సాగు చేయగ, పత్తి 7,120 ఎకరాలు

వేరుశనగ 2050 ఎకరాలు, కంది 750 ఎకరాలలో సాగు చేస్తున్నారని కేటిదొడ్డి మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

కేటిదొడ్డి మండలంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సరిపడ యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ పనులను వదిలేసి యూరియా కోసం రోజుల తరబడి షాపుల ముందు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ-పాస్ విధానంలో సిగ్నల్స్ రావడం లేదనే సాకుతో యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ అక్రమ వ్యాపారానికి తెరలేపారు. వాస్తవంగా యూరియా రూ.266 విక్రయించాలి. బ్లాక్ మార్కెట్ లో బాగా డిమాండ్ ఉండటంతో డీలర్లు ఒక బస్తా రూ.320ల వరకు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అధికారుల కుమ్మక్కు.. కర్ణాటకకు తరలింపు

వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కయినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు సహకార సంఘాల్లో విక్రయించాల్సిన యూరియాను పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలున్నాయి. వ్యాపారులతో కలిసి బ్లాక్‌మార్కెట్ దందా సాగించడంతోపాటు యూరియాను సరిహద్దులు దాటిస్తున్నట్టు తెలిసింది. యూరియా దొరక్క తెలంగాణ రైతులు నానా తంటాలు పడుతుంటే.. మరోవైపు తెలంగాణ రైతులకు అందాల్సిన యూరియా కర్ణాటక రాష్ట్రానికి యథేచ్ఛగా తరలిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

కేటిదొడ్డి మండలంలోని పాతపాలెం లోని పీఏసిఎస్




నుంచి రాయచూర్ జిల్లాకు చెందిన రైతులకు యూరియాను విక్రయిస్తున్న నేపథ్యంలో స్థానికులు అడ్డుకున్నారు. నందిన్నె అగ్రోస్ లో ప్రతి రోజు బొలేరో వాహనాలలో అక్కడి రైతులు యూరియాను కొనుగోలు చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

### లెక్కలు ఘనం.. నిల్వలు శూన్యం..

యూరియాకు సంబంధించి నెల వారి ప్రణాళికలు బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో దొరకడం లేదు. కొన్ని దుకాణాల్లో నిలువలు ఉన్న అధిక ధరలకు విక్రయిస్తున్నారు. యూరియా విక్రయాల పై వ్యవసాయ అధికారుల నిఘా కొరవడింది. ప్రైవేటు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

### యూరియా కొరత లేదు.. మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి..

మండలంలో యూరియా కొరత లేదని వ్యవసాయ అధికారి తెలిపారు. సాగు చేసిన పంటలకు సరిపడే యూరియాను తెప్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. సాగు చేసిన పంటలకు యూరియా అందించేందుకు వ్యవసాయ అధికారులు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుంది

మొదటి పేజీ తరువాయి...

భాగంగా వరంగల్ జిల్లా పరకాలలో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కేటీఆర్ కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పరకాలలో జరుగుతున్న అవినీతిపై అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు.

కమీషన్లు వచ్చే చోటనే కాంగ్రెస్ పాలకులు పనిచేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గృహలక్ష్మీ పథకం కింద పరకాల మహిళలకు 3వేల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. పథకం పేరు మార్చి లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. పరకాలలో ఉన్న 3వేల మందికి లబ్ధి చేకూరే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

ఆరు గ్యారంటీలని చెప్పి కాంగ్రెస్ నేతలు ప్రజలను బురిడీ కొట్టించారని కేటీఆర్ ఆరోపించారు. ఇంట్లో ఉన్న అత్తాకోడళ్లకు పింఛన్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు. అత్తకు రూ.4వేలు, కోడలికి రూ.2500 ఇస్తామని ఇచ్చింది లేదని చెప్పారు. ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు. కల్యాణలక్ష్మీ కింద తులం బంగారం అని చెప్పి మభ్యపెట్టారని మండిపడ్డారు. రైతుబంధు రూ.15వేలు ఇస్తామని రెండు నెలలు ఎగ్గొట్టారని అన్నారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తోందని తెలిపారు. సమయం దొరికినప్పుడే కాంగ్రెస్ నేతలకు వాత పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ నేతల బెదిరింపులకు ఎవరూ భయపడొద్దని స్పష్టం చేశారు. కర్రుకాల్చి వాత పెట్టకపోతే కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎరువుల కోసం క్యూలైన్‌లో నిలబడిన రోజులు ఉన్నాయా అని కేటీఆర్ ప్రశ్నించారు. పరకాలకు వస్తుంటే పలుచోట్ల రైతులు క్యూలైన్‌లో నిలబడి కనిపించారని తెలిపారు. ఈ ముఖ్యమంత్రికి సమయానికి యూరియా ఇచ్చే సోయి లేదని విమర్శించారు. కోటిమందిని కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన తీర్పిస్తే ప్రయత్నం దిగి వచ్చి పథకాలు అమలు చేస్తారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంటికి వచ్చిన మన బీఆర్ఎస్ నాయకులను ఆదరించాలని కోరారు. కేసీఆరే వచ్చిండని కడుపులో పెట్టుకుని చూసుకోవాలన్నారు.



కేరళ రాష్ట్రం త్రివేండ్రంలో జరగనున్న ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ మహసభలకు వెలుతున్న ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు. చిత్రం లో సంఘం రాష్ట్ర నాయకులు జె.రుద్రకుమార్ తదితరులు. - బుద్వేల్, నమస్తే ఉదయం

## సీఎం రమేష్‌ను తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా?

మొదటి పేజీ తరువాయి...

విలీనం అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్‌ అలాంటి బీఆర్ఎస్ ఏ పార్టీలోనూ విలీనం అయ్యే ప్రసక్తేలేదన్నారు. భారీ స్కామ్‌లు బయటపడ్డ ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కామన్ అయిపోయిందని ఫైర్ అయ్యారు కేటీఆర్. అంతకుముందు తెలంగాణకు రేవంత్ రెడ్డే పెద్ద కోవర్ట్ అంటూ నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ కోవర్ట్ అంటూ కేటీఆర్ అన్న కామెంట్స్‌పై కౌంటర్ ఇచ్చారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. కేటీఆర్‌కు దమ్ముంటే ముందు సీఎం రమేష్ ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం రమేష్ ఇంటికి కేటీఆర్ వెళ్లారా.. లేదా? పదేళ్లు అధికారంలో ఆంధ్రావాళ్లతో తిరిగింది మీరా కదా? అని ప్రశ్నలు సంధించారు. కేటీఆర్ ఇష్టవచ్చినట్లు మాట్లాడటం ఇప్పటికైనా మానుకోవాలని మండిపడ్డారు ఆది శ్రీనివాస్.ఇదిలా ఉ ండగానే కేంద్ర మత్రి బండి సంజయ్ వివాదంలోకి ఎంట్రీ ఇవ్వడం మరింత రచ్చగా మారింది. కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా సీఎం రమేశ్‌ను కరీంనగర్‌ను తానే తీసుకొస్తానని బండి సంజయ్ సవాల్ విసిరారు. దమ్ముంటే కేటీఆర్ చర్చకు సిద్ధమా అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఈ మాటల యుద్ధం ఎక్కడి వరకు దారి తీస్తుందనే ఉత్కంఠ రాజకీయవర్గాల్లో నెలకొంది.



## ఏందిరా ఈ వెలివేత

ఊరి బయట గుడిసెలు
మా తాతాలు,తండ్రులు సేసే బానిసా బతుకులు,,,
మీ సావుకు,సన్నాయికి మేమే ముందుంటిమి
అయినా మమ్మల్ని అంటరానివారు అంటిరి
పల్లె లేదు, పట్నం లేదు అదే ఈ పోకడా
ఇప్పటికి ఈ సమాజం తీరుమారలేదుగా
మాట ఇస్తే ప్రాణమిచ్చే జాంబవంతుని వారసులం,,,
ఊరిలోని గుడి ఉంటే మీరే ముందుంటిరి
దండం పెడదామంటే దూరం ఉండమంటిరి
బయటేమో బుజంపై చెయ్యివేసి భాయ్ భాయ్ అంటివి,,,
లోలోపల నువ్వు కులం తక్కువ అంటివి
ఎక్కడ రాసుంది నువ్వు ఎక్కువ కులంవోడని
నువ్వు మా ఇంటికొస్తే టక్కున నిల్చుంటిమి
అదే మా సంస్కారమని గమనించక పోతివి
ఊరికి ఆపదొస్తే మేమే ముందువుంటము
ఊపిరైనా అడ్డుపెట్టి కాపాడుకుంటాము
నువ్వు, నేను చచ్చినాక పెట్టేది మట్టేనే,
అది అందరికి సమానమని ఇప్పటికైనా తెలుసుకో.

రచన -జిల్లేపల్లి ఉపేందర్

# ఆర్ఎంపీల ఇష్టారాజ్యం

## నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీ క్లీనిక్‌లలో మందుల విక్రయాలు..

## మెడికల్ షాపును తలిస్తున్న ఆర్ఎంపీల క్లీనిక్‌లు

## కొరవడిన డిఎంహెచ్ఓ, ఔషద నియంత్రణ శాఖ అధికారుల పర్యవేక్షణ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 27(నమస్తే ఉదయం) జిల్లాలో ఆర్ఎంపీ క్లీనిక్ లలో నిబంధనలకు విరుద్ధంగా వైద్యుడి ప్రిస్కిప్షన్ (చీటీ) లేకుండానే యథేచ్ఛగా ఔషధాలను విక్రయిస్తున్నారు. వైద్యుడి దగ్గరకు వెళ్తే ఫీజులు అధికమవుతాయనే ఉద్దేశంతో.. పేదలు నేరుగా ఆర్ఎంపీల వద్దకు వెళ్లి మందులు కొనుగోలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏదైనా రోగమొస్తే మొదటగా గుర్తొచ్చేది ఆర్ఎంపీలే. ఇలా రోగులు వస్తుండడంతో క్లీనిక్‌లు గల్లీకొకటి చొప్పున పుట్టుకొస్తున్నాయి. ప్రత్యేక గదులను అద్దెకు తీసుకుని, మంచి ఫర్నిచర్ పెట్టి మెరుగైన వైద్యం అందిస్తామనే స్థాయిలో ఆకర్షిస్తున్నారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాలి. తీవ్రతను బట్టి పీహెచ్‌సీ, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి. కానీ.. ప్రిస్కిప్షన్ పెట్టుకుని ల్యాబ్ టెస్టులు, మందులు, స్కానింగ్‌లు చేస్తున్నారు. ఫ్లూయిడ్స్ అమర్చి పరిమితికి మించి యాంటిబయోటిక్స్ ఇంజక్షన్లు ఇస్తూ రోగాన్ని తగ్గిస్తున్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయాలు

జిల్లాలోని ఆర్ఎంపీ క్లీనిక్‌లలో కేవలం ప్రథమ చికిత్స అందించాలి. కాని ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స తో పాటు మందుల విక్రయాలకు పాల్పడుతున్నారు. జిల్లాలో ఆర్ఎంపీ క్లీనిక్‌లు, మెడికల్ షాపులపై నియంత్రణ కొరవడింది. గుర్తింపు పొందిన వైద్యుడు సూచించిన (ప్రిస్కిప్షన్)వి మాత్రమే విక్రయించాల్సి ఉడగా.. అందుకు విరుద్ధంగా జరుగుతోంది. జిల్లాలో ఈ నిబంధన పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా ఆర్ఎంపీ క్లీనిక్‌లలో ఔషధ దుకాణాలను ఏర్పాటు చేసుకొని తెలిసీ తెలియని వైద్యంచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ధరూర్, కేటిదొడ్డి, మల్దకల్, గట్టు, తదితర మండలాలో ఆర్ఎంపీలు ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మందులు విక్రయిస్తున్నారు. మందులు విక్రయించినప్పుడు తప్పనిసరిగా రసీదు ఇవ్వాల్సి ఉండగా.. నిర్వాహకులు ఇవేమీ పాటించడం లేదు. అదేవిధంగా జ్వరం, జలుబు, తలనొప్పి, చిన్నపిల్లలకు సంబంధించిన సిరప్లు, యాంటీ బయోటిక్స్ వంటివి ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు. ఏదైనా అనారోగ సమస్య చెబితే వాటికి అనుసంధానంగా ఒకే తర మందులను అంటగడుతూ మెడికల్ మాఫియాకు తెరలేపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు మందులు, సూదులు ఇస్తూ ప్రాణాల మీదకు తీసుకొస్తున్నారు.

ఆర్ఎంపీ క్లీనిక్ లపై ఔషద నియంత్రణ అధికారుల పర్యవేక్షణ కరువైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ప్రజాప్రతినిధుల ఒత్తిడి

ఆర్ఎంపీలపై చర్యలు చేపట్టేందుకు ఆరోగ్యశాఖ ప్రయత్నిస్తున్నాయి. తనిఖీలు చేపడుతూ కేసులు సైతం నమోదు చేస్తున్నాయి. కానీ ప్రజాప్రతినిధుల ఒత్తిడితో వెనుకంజ వేయాల్సి వస్తుందని తెలిపారు. పూర్తిస్థాయిలో నిలువరించలేకపోతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.




### నిద్రపోతున్న ఔషధ నియంత్రణ శాఖ

జిల్లాలో ఔషధ నియంత్రణ శాఖ నిద్రమత్తులో తూలుతోంది. శాంపిల్ దందాలు, ఆర్ఎంపీల మందుల విక్రయాలపై ఫిర్యాదులు చేస్తే తప్పా తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. దీంతో వారు ఆడిందే ఆటగా సాగుతోంది. ఈ విషయంపై జిల్లా ఔషధ నియంత్రణ అధికారిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# ఈసా కాలువ మొండి కత్వ వద్ద కాలు జారీ ఓ బీటెక్ విద్యార్థి గల్లంతు

**జన చైతన్య వాటర్ ఫాల్స్ కాదది.. ప్రాణాలు తీసే ప్రమాదకర స్థలం**

**ఇంస్టాగ్రామ్ లో వాటర్ ఫాల్స్ అని రీల్స్ చూసి ప్రమాదాల బారిన పడుతున్న యువత**

**బీటెక్ విద్యార్థి అక్షిత్ రెడ్డి గల్లంతు**



అక్షిత్ రెడ్డి



అతని తండ్రి రవీందర్ రెడ్డి



అక్షిత్ రెడ్డి కోసం గాలిస్తున్న డీ ఆర్ ఎఫ్ సిబ్బంది

బుద్వేల్ జూలై 27 (నమస్తే ఉదయం) : హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ మూసీ నది వరకు ప్రవహించే ఈసా కాలువ మార్గంలో జనచైతన్య వెంచర్ వద్ద గల మొండికత్వ అలుగు ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం ఈత కోసం వచ్చిన బీటెక్ విద్యార్థి గల్లంతైనాడు. నలుగురు స్నేహితులతో కలసి వచ్చిన ఆ యువకుడు మొండి కత్వ పై నడుస్తు ఈసా వాగు లో పడి పోయాడు. అతని కోసం రాజేంద్రనగర్ పోలీసులు, డీఆర్ఎఫ్ సిబ్బంది సాయంత్రం వరకు గాలించినా ఫలితం కనిపించలేదు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... జీడిమెట్ల జగద్గిరి గుట్ట ప్రాం తానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి రవీందర్ రెడ్డి కుమారుడు, వీజేఐటీ లో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్న అక్షిత్ రెడ్డి (20) స్నేహితులైన రోహిత్, పవన్, అనిల్ తో కలసి ఫోన్ లో హైదరాబాద్ లో వాటర్ పాల్స్ ఎక్కడ ఉన్నాయి అని సెర్చ్ చేసి జన చైతన్య వెంచర్ మొండి కత్వ వద్దకు ఆదివారం మధ్యాహ్నం వచ్చారు. మొండి కత్వ వద్ద ఈసా కాలువ కు అడ్డగా గోడ ఉండి నీరు పారుతు కనిపిస్తుంది. ఆ గోడపై గడ్డి మొలచి పాకురు పట్టి నడుస్తున్న సమయం లో జారుతుంది. అది తెలియని నలుగురు స్నేహితులు మొండి కత్వ కు అడ్డంగా ఉన్న గోడపై నడుస్తు ఫోటోలు దిగుతున్నారు. ఆ సమయంలో ఈత రాని అక్షిత్ రెడ్డి కాలు జారీ మొండి కత్వ వద్ద ఈసా వాగులో పడిపోయాడు. పడిపోతున్న అక్షిత్ రెడ్డి ని చేయి పట్టుకుని కాపాడటానికి స్నేహితులు ప్రయత్నం చేసినప్పటికీ వారి ప్రయత్నం ఫలించలేదు. సమాచారం తెలుసుకున్న జీహెచ్ఎంసీ డిస్పాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) సభ్యులు, రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో, సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి అక్షిత్ రెడ్డి ని గుర్తించడానికి ప్రయత్నం చేసినప్పటికి మొం డికత్వ ప్రాంతంలో నీరు ఎక్కువగా ఉండటంతో సాధ్యపడలేదు.

**యువత మొండి కత్వ వైపు వెళ్లకూడదు : ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో**

జనచైతన్య వాటర్ ఫాల్స్ అంటు ప్రచారంలో ఉన్న ఈసా కాలువ పై గల మొండి కత్వ వద్దకు యువత వెళ్లకూడదని రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు. మొండి కత్వ ప్రాంతం ప్రమాదకరంగా ఉందన్నారు. ఈసా కాలువ మధ్యలోనుంచి ఉన్న గోడ పైనుంచి నీరు ప్రవహిస్తు టుందని, అ గోడపై నడిచి వెళ్లే సమయంలో పాకురుకు కాలు జారీ పడిపోయే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయన్నారు. గోడపై గడ్డి మొలచి చాలా ప్రమాదకరంగా ఉందని, ఇటు వైపు యువత ఎవ్వరు రావద్దన్నారు. అక్షిత్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామన్నారు.

**రేపు హాస్టల్ కు వెళ్ళాల్సి ఉండే : అక్షిత్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి:**

తన కొడుకు సోమవారం హాస్టల్ కు వెళ్లాల్సి ఉండే. ఉదయం పడుకొని ఉంటే పదిన్నర గంటలకు స్నేహితులు వచ్చి పక్కనే ఉన్న పార్కులో ఆడుకుందాం అని తీసుకెళ్లారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు రాజేంద్రనగర్ పోలీసులు ఫోన్ చేసి మీ కొడుకు చెరువు లో పడ్డాడని సమాచారం ఇచ్చారు. ఒక్కడే కొడుకు ఇలా అవుతుందని అనుకోలేదు. సాయంత్రం షాపింగ్ కు వెళ్దామని చెప్పాను. ఇలా జరుగుతుందని ఊహించలేదు

**ప్రతి సంవత్సరం మొండి కత్వలో పడి గల్లంతౌతున్న యువకులు**

వర్షాలు పడినప్పుడు జనచైతన్య వెంచర్ వద్ద ఈసా వాగు పై ఉన్న మొండికత్వ వద్ద ఒక్కరు లేదా ఇద్దరు పడి గల్లంతై మరణిస్తున్నారు. గత సంవత్సరం సులేమాన్ నగర్ కు చెందిన ఓ య వకుడు చేపలు పట్టడానికి వచ్చి మొండి కత్వ వద్ద గల్లంతై మరుసటి రోజు శవమై తేలాడు. అంతకు ముందు సంవత్సరం బుద్వేల్ కు చెందిన ఓ యువకుడు మొండి కత్వ వద్ద ఈత కోసం దిగి అక్కడ ఉన్న బురద లో చిక్కుకుని మరణించాడు.

**ఇన్స్టాగ్రామ్ లో చూసి వస్తున్నారు: సయ్యద్ హిదాయతుల్లా షఫీ, హ్యాప్పీ హెూమ్స్ కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి :**

జన చైతన్య వెంచర్ ను ఆనుకుని ఈసా కాలువ పై ఉన్న మొండి కత్వ (జనచైతన్య వాటర్ ఫాల్స్) ఫోటోలను కొందరు యువకులు రీల్స్ చేసి ఇన్స్టాగ్రామ్ లో పెడుతు అందమైన వాటర్ ఫాల్స్ అని పోస్ట్ చేస్తున్నారని హ్యాప్పీహెూమ్స్ కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ హిదాయతుల్లా షఫీ తెలిపారు. మొండి కత్వ వద్దకు వెళ్లడానికి కూడా అనుకూలంగా లేదని గుర్తు చేశారు. ఈసా కాలువ పై ఉన్న మొండి కత్వ గోడ పై గడ్డి మొలచి పాకురు పట్టి ఉంటుందని, దానిపై నడుస్తు యువకులు రీల్స్ చేస్తుంటారని. సెల్ఫీ లు దిగుతుంటారని అన్నారు. పాకురు కు కాలు జారి క్రింద పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మొండి కత్వ వద్ద ప్రవహిస్తున్న నీరు మురికి నీరని గుర్తు చేశారు. యువకులు మొండి కత్వ వద్దకు రాకుండ అక్కడ ఫెన్సింగ్ వేయాలని కోరారు. పోలీసులు మొండి కత్వ వద్దకు యువత రాకుండ ఉండటానికి ఎక్కువ ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచనలను పాటించాలి

**మేకల వనితా దామోదర్ రెడ్డి**






ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి

బుద్వేల్, జూలై 27(నమస్తే ఉదయం) ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని టీవీలో బీజేపీ రంగారెడ్డి జిల్లా మహిళ మోర్చ కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి నాయకులతో కలిసి తిలకించారు. ప్రధాని మోడీ దేశంలో జరుగుతున్న అనేక గుణాత్మక మార్పులను వివరించారని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరినట్లు ఆమె తెలిపారు. ఆజాద్ అమృత్ మహెూత్సవాల్లో భాగంగా ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటి సంరక్షించాలని సూచించారన్నారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని సూచించారని తెలిపారన్నారు. ప్రధాని సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.





చైతన్య విలాస్ కాలనీ లో గల రామాలయం ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులు

## చైతన్య విలాస్ కాలనీలోని హనుమత్ సేవిత శ్రీ సీతారామ చంద్ర స్వామీ దేవాలయ ప్రధమ వార్శికోత్సవాలు

రాజేంద్రనగర్, జూలై 27 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్‌రీడ చైతన్య విలాస్ కాలనీలో కొలువుదీరిన హనుమత్ సేవిత శ్రీ సీతారామ చంద్రస్వామీ దేవాలయ ప్రధమ వార్షికోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామీ వారికి పూజలు చేస్తున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు విష్వక్సేన ఆరాధన, శ్రీ సుదర్శన హెూమాలు నిర్వహించారు. వేధ పండితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ హెూమంలో చైతన్య విలాస్ కాలనీ, హైదర్గూడ పరిసర బస్తీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లలు, పెద్దలు పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామీ వారి ఆశీస్సులు తీసుకున్నారు. సోమవారం గణపతి హెూమం, మంగళవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం. అన్న ప్రసాద వితరణ, బుధవారం చక్ర స్నానము సేవ, సాయంత్రం శాంతి కార్యక్రమాలు నిర్వహిం చనున్నటు దేవాలయ కమిటీ సభ్యులు శాంతిలాల్ జోషి, పద్మశ్రీ, జె.మహేశ్. డి.రాజేశ్ కుమార్. ఆదర్శ శుక్లా లు తెలిపారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిరం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ



శివరాంపల్లి శ్రీ సరస్వతి శిశు మందిరంలో జరిగిన పూజలలో పాల్గొన్న కమిటీ సభ్యులు

బుద్వేల్, జూలై 27 (నమస్తే ఉదయం): విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని, అం దుకు ఉపాధ్యాయులకు కూడా శిక్షణ తరగతులు నిర్వహించడం సంతోషకమని రామయ్య హాస్పిటల్స్ అదినేత డాక్టర్ ఎస్ అమరేందర్ అన్నారు. శివరాంపల్లి శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో రెండు రోజుల పాటు జరిగిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాద్యాయులు సమాజానికి ఉపయోగపడే ఉత్తమ విద్యార్థులను అందిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బస్తీ పెద్దలు పెండ్యాల చంద్ర మోహన్ మాట్లాడుతూ, శిక్షణ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. ఉపాధ్యాయులు కూడా మంచి శిక్షణ పొంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ శిక్షణలో 95 మంది ఉపాధ్యాయులు పాల్గొనడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో శ్రీ సరస్వతీ శిశుమందిరాల ప్రముఖులు గన్నాల దశరత్ రెడ్డి, రాజనరసయ్య. రాఘవేందర్, చంద్రారెడ్డి, అనిల్, షీలా సంతోష్ కుమార్, కాసోజు భూషణ్, బాలవంశీ కృష్ణ, జనార్ధన్రెడ్డి, రావుచెట్టి యాదిరెడ్డి పాఠశాల ప్రధానాచార్యులు కావలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వర్సిటీలలో 4 సంవత్సరాల వ్యవసాయ డిగ్రీ కోర్సులు చదవడానికి ఇచ్చిన జీవో నెం 27పై పునః సమీక్ష చేయాలి

బుద్వేల్, జూలై27(నమస్తే ఉదయం) : ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో 4 సంవత్సరాల బీఎస్సీ అగ్రికల్చరల్ కోర్సులు చదువ వచ్చని 2020 లో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన జీవో నెం. 27 ను రద్దు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ నెల 16న రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) మోడల్ యాక్ట్ 2023 ప్రకారం అర్హత లేని ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో వ్యవసాయ విద్య కోర్సులను చేపట్టడానికి అనుమతులు ఇవ్వకూడదని చెబుతు రాష్ట్ర ప్రభుత్వాలకు ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ హిమాంశు పాఠక్ 2024 సెప్టెంబరు 2వ తేదీన రాసిన లేఖను అందులో జతపరిచారు. నాలుగు సంవత్సరాల వ్యవసాయ విద్యను అభ్యసించాలంటే ఐసీఏఆర్ రెగ్యులేటరీ బోర్డు అనుమతులు తప్పని సరి అని గుర్తు చేశారు. దానికి తోడు రాష్ట్ర వ్యవసాయ, సహకార మంత్రిత్వ శాఖ, రాష్ట్రంలోని ప్రభుత్వ వ్యవసాయ విశ్వవిద్యాలయాల అనుమతులు కూడా తప్పని సరిగా ఉండాలని చట్టం చెబుతుందని గుర్తు చేశారు. ఈ నెల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్



తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కార్యదర్శి కి రాసిన లేఖ లో తెలంగాణ రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా వెలువడిన జీవో ద్వారా బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులు నిర్వహిస్తున్నారని, దీనిపై పున: సమీక్ష చేయాలని కోరారు. ప్రైవేటు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం పరిధిలోని డిపార్ట్మెంట్ అఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (డేర్) నుంచి కానీ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) నుంచి కానీ అనుమతులు అవసరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉండే అగ్రికల్చరల్ అండ్ కో ఆపరేషన్ శాఖ ఆమోదం కూడా కావాలన్నారు. రాష్ట్రంలోని ఐసీఏఆర్ గుర్తింపు పొందిన ప్రభుత్వ వ్యవసాయ విశ్వవిద్యాలయం గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే ప్రైవేటు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. సాదారణ డిగ్రీలు కాకుండ ప్రొఫెషనల్ డిగ్రీలు అయిన వ్యవసాయ విద్య ను చదవాలంటే ఈ విదమైన నిబంధనలు తప్పని సరి అని గుర్తు చేశారు. వీటికి సంబందం లేకుండ 2020 అక్టోబరు 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (యూనివర్శిటీ ఎడ్యుకేషన్) జీవో ఎం.ఎస్ నెంబర్ 27 ఇచ్చారని తెలిపారు. దాని ప్రకారం రాష్ట్రంలో పలు విశ్వవిద్యాలయాలలో 4 సంవత్సరాల వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఆ సర్టిఫికెట్ కు ఐసీఏఆర్ గుర్తింపు ఉండదన్నారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలని కోరారు. సాధారణ డిగ్రీలకు సంబందించి ఉన్నత విద్యామండలి జీవో ఇచ్చి కోర్సులను ప్రారంభించవచ్చన్నారు . వ్యవసాయ డిగ్రీ కోర్సులకు మాత్రం ఐసీఏఆర్ అనుమతులు తప్పని సరి అని గుర్తు చేశారు.




సమావేశం లో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నరసింగరావు

## సీపీఐ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలను విజయవంతం చేయాలి

**పుస్తకాల నర్సింగరావు**

బుద్వేల్, జూలై 27 (నమస్తే ఉదయం) : ఆగస్టు 2వ తేదీన మొయినాబాద్ లోని అంజీనీదేవీ గార్డెన్ లో నిర్వహించనున్న సీపీఐ రంగారెడ్డి జిల్లా 17వ మహా సభలను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం బుద్వేల్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం(ఏఆర్ దేవరాజ్ భవన్) లో రాజేంద్రనగర్ మండల సీపీఐ సహయ కార్యదర్శి జే విజయానంద్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సీపీఐ పార్టీని అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాల లోకి తీసుకువెళ్లడానికి నాయకత్వంలో ఉన్న ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అర్హులైన వారికి ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఫెన్షన్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాజేం ద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, నాయకులు ఎం.ఎ. రియాజ్, జె. ఆనంద్ గౌడ్, పాండు, సత్యం లు పాల్గొన్నారు.

## మహిళా సంఘం బలోపేతం లక్ష్యంగా కృషి చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఎం డి ఫైమిద

బుద్వేల్, జూలై 27(నమస్తే ఉదయం): తమ హక్కుల సాధన కోసం మహిళా లోకం చైతన్యం కావాల్సిన అవసరం ఉందని జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఫైమిద అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ మండల 15వ మహా సభఆదివారం బుద్వేల్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం (ఏఆర్ దేవరాజ్ భవన్) లో జరిగింది. ఈ సభలో పాల్గొన్న ఎండీ ఫైమిద మాట్లాడుతూ, రోజు రోజుకు మహిళలపై హింస పెరుగుతుందన్నారు. పురుషాధిక్య సమాజంలో మహిళల పట్ల చిన్న చూపు చూడటం వల్ల సమాజంలో వివక్ష కొనసాగుతున్నదన్నారు. మహిళలు తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం, రాజ్యాంగ ఫలాల సాధన కోసం ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కమలమ్మ, సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఎ రియాజ్ లు పాల్గొన్నారు.

**నూతన కమిటీ :**

జాతీయ మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ మండల అధ్యక్షురాలుగా కె. మునీశ్వరీ, ప్రధాన కార్యదర్శిగా కన్యగారి లక్ష్మీలు నియమితులైనారు. ఉపాధ్యక్షు రాలుగా ఎస్.ఓ రేష్మ, జి.రాములమ్మ, బి.శాంతమ్మ, సహయ కార్యదర్శులుగా కె. వాణి, ఎం.సుగుణమ్మలు నియమితులైనారు. కార్యవర్గ సభ్యులుగా కె.శారద, ఉర్మిళ, సుజాత, వనమ్మ, యాదమ్మ, సుశీల, పార్వతమ్మ, మంగ లు నియమితులైనారు. కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జే అనంద్ గౌడ్, రాజేంద్రనగర్ మండల సహయ కార్యదర్శి జే విజయానంద్ గౌడ్, ఎండీ షఫీ, కార్యాలయ కార్యదర్శి జి.సత్యం, పాండు, మొగులయ్య, సయ్యద్ ఖాజా, ఖలీల్, సాబీర్, రాంచందర్, సలీం, క్రిష్ణ లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందచేస్తున్న బాబుల్ రెడ్డి నగర్ ప్రజలు



## సోలిటరీ గ్లోబల్ స్కూల్ వద్ద యూ టర్న్ ఉండేటట్లు చూడాలి

బుద్వేల్, జూలై 27(నమస్తే ఉదయం) : ఆరాంఘర్ నుంచి దుర్గానగర్ వరకు కొత్తగా నిర్మిసు న్న డివైడర్ లో గతంలో ఉన్న మాదిరిగానే యూ టర్న్లు ఉండేటట్లు చూడాలని కోరుతు ఆదివారం బాబుల్ రెడ్డినగర్ కు చెందిన ప్రజలు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను కలసి వినతి పత్రం అందజేశారు. గతంలో ఫలోడియం ఫంక్షన్ హాల్ వద్ద, సోలిటరీ గ్లోబల్ స్కూల్ వద్ద యూ టర్న్ లు ఉండేవని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ రహదారిలో మూడు ఫీట్ల గోడ కడుతుండటంతో ఫలోడియం వద్ద యూ టర్న్ మూసి వేసారని, సోలిటరీ గ్లోబల్ స్కూల్ వద్ద యూ టర్న్ ను వదిలి తిరిగి అక్కడ కూడా గోడ నిర్మాణం చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. యూ టర్న్ తీసేస్తే దుర్గానగర్ వరకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీంతో బాబుల్ నగర్, మార్కండేయనగర్, బృందావన్ కాలనీ, టాటానగర్, వెంకటేశ్వర కాలనీ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఇప్పటికే బాబుల్ రెడ్డినగర్ నుంచి మోహన్రెడ్డినగర్ నుంచి శివరాంపల్లి వెళ్లే దారిని శివరాంపల్లి రైల్వే శాఖ అధికారులు మూసి వేశారని గుర్తు చేశారు. అందుకే సోలిటరీ గ్లోబల్ స్కూల్ వద్ద యూ టర్న్ ను యదావిదిగా ఉం చాలన్నారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో బాబులౌరెడ్డినగర్ పరిసర బస్తీలకు చెందిన సోమ శ్రీనివాస్ గుప్తా. అక్కెం రాఘవేందర్ యాదవ్. కాళీదాసు, జగన్, హనుమంతుసాగర్, మల్లేశ్, లక్ష్మణ్, కె.ఎస్ రెడ్డి, సోమ సందీప్ గుప్తా, సురేశ్, శంకర్. నవీన్ గుప్తా తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరికొండ వెంకటేష్ జన్మదిన వేడుకలు



రాజేంద్రనగర్, జులై27 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరికొండ వెంకటేష్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మైలార్ దేవులపల్లి డివిజన్ గగన్ పహాడ్ బస్తీలోని ఆయన ఆఫీసులో పార్టీ నాయకులు,అభిమానులు,స్నేహితుల సమక్షంలో శాలువాతో సన్మానించి భారీ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం తిరుపతిరెడ్డి,సూరెడ్డి సాయిరెడ్డి,శీలం జగన్మోహన్ రెడ్డి,ఔరది రమేష్ ముదిరాజ్,పట్లోల శ్రీధర్ రెడ్డి, మాడపాటి కిషోర్,సూరెడ్డి సాయి కృష్ణారెడ్డి,మెక్కొండ ప్రేమ్ రాజ్,సిద్దు,బాజీరావు, తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

